కూటమి నేతలవి కుటిల రాజకీయాలు

- ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి

బొమ్మనహాళ్: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ప్రజలకు మంచి చేసి, ఎన్నికల్లో ప్రజల ముందుకు వెళ్తుంటే.. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి మాత్రం బురద రాజకీయాలు చేస్తున్నాయని ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి అన్నారు. కూలాల కుంపట్లు రాజేస్తూ , దాడులకు తెగబడుతూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి ఎన్నికల్లో లబ్ధి పొందాలని కూటమి నాయకులు కుటిల రాజకీయాలు చేస్తున్నారని అన్నారు. శుక్రవారం ఉద్దేహాళ్ గ్రామం నుంచి బొమ్మనహాళ్, ఉంతకల్లు గ్రామం వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ముందుగా ఉద్దేహాళ్‌లో వైఎస్సార్‌సీపీ నాయకులు మెట్టు గోవిందరెడ్డిని సన్మానించారు.

వైఎస్సార్‌సీపీని ఆదరించండి..

త్వరలో జరగబోవు ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని ఆదరించాలని మెట్టు గోవిందరెడ్డి కోరారు. 2014 ఎన్నికల్లో 600కు పైగా హామీలిచ్చి అధికారంలోకొచ్చిన చంద్రబాబు.. వాటిలో ఆరు హామీలను కూడా అమలు చేయలేదన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఐదేళ్లలో దాదాపుగా ప్రతి హామీనీ నెరవేర్చారన్నారు. నిన్న మొన్నటి వరకు వలంటీర్లను తిట్టిపోసిన చంద్రబాబు.. ఇప్పుడు ఓట్ల కోసం నాలుక మడతేసి తాను అధికారంలోకొస్తే రూ.10 వేలు జీతం ఇస్తామనడం విడ్డురంగా ఉందన్నారు. ఎమ్మెల్సీ మంగమ్మ, పార్టీ అధ్యక్షుడు పైలా నరసింహయ్య, అహుడా చైర్మన్ మహాలక్ష్మీ శ్రీనివాస్, జెడ్పీ చైర్మన్ బోయ గిరిజమ్మ, ఏడీసీసీ బ్యాంకు మాజీ చైర్మన్ పామిడి వీరాంజనేయులు, పార్టీ ఉపాధ్యక్షులు రాళ్ల తిమ్మారెడ్డి, యువ నాయకుడు మెట్టు విశ్వనాథ్ రెడ్డి, మండల కన్వీనర్లు రామాంజనేయులు, వన్నూరుస్వామి, గౌని ఉపేంద్రరెడ్డి, సీనియర్ నాయకులు ఈశ్వరరెడ్డి, ఎంసీహెచ్ రాజ్‌కుమార్, లోకేష్, పయ్యావుల సత్యన్న, ప్రసాద్‌రెడ్డి, విశ్వనాథ్ రెడ్డి, కోటేశ్వరరెడ్డి, పరమేశ్వర, రామాంజనేయరెడ్డి, ప్రతాప్‌రెడ్డి, దాని రెడ్డి, ఆలేరి రాజగోపాల్‌రెడ్డి, కందేపల్లి రమేష్,లాలు సాబ్, వెంకటాక్షిపతిరెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, జయ రామ్‌రెడ్డి, ఆనంద్‌రెడ్డి పాల్గొన్నారు.



ఉద్దేహాళ్-ఉంతకల్లు మధ్య బైక్ ర్యాలీ చేస్తున్న మెట్టు గోవిందరెడ్డి, నాయకులు



ఉద్దేహాళ్‌లో గజమాలతో మెట్టు గోవిందరెడ్డి, పైలా, మంగమ్మ, బోయ గిరిజమ్మ, మహాలక్ష్మి శ్రీనివాస్‌ను గజమాలతో సత్కరిస్తున్న నాయకులు

చంద్రబాబును నమ్మి మోసపోవద్దు

రాయదుర్గం రూరల్: నయవంచకుడు చంద్రబాబును నమ్మి మోసపోవద్దని ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి ప్రజలకు తెలియజేశారు. మండలంలోని రాయంపల్లి, బీఎన్‌హళ్లి, బొమ్మక్కపల్లి, వడ్రహొన్నూరు గ్రామాల్లో ఆయన రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి ఉపేంద్రరెడ్డి, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మాధవరెడ్డి, జెడ్పీటీసీ హొన్నే మల్లికార్జునతో కలిసి శుక్రవారం ప్రచారం చేశారు. కార్యక్రమంలో బీఎన్ హళ్లి సర్పంచ్ గొల్ల చంద్రకళ, ఎంపీటీసీలు లక్ష్మి, అరుణ్ కుమార్, సొసైటీ అధ్యక్షుడు భీమన్న, నాయకులు శివారెడ్డి, రాయంపల్లి రామాంజనేయులు, ఆర్టీ కాంతారెడ్డి, ఆనంద్ రెడ్డి, పాటిల్ వెంకటరెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ బాబులు, సచివాలయాల కన్వీనర్ మురహరి, మండల కోఆప్షన్ సభ్యులు దిలావర్ బాష, బీఎన్ హళ్లి అయ్యప్ప, రుద్రముని, మఠం నగేష్ ,మలకాపురం నాగరాజు, గోపాల్, అంజి, సీజీ దొడ్డి తిప్పేస్వామి, రామన్న, వేపరాల నాగేంద్ర, వీరాపురం అంజనేయులు, మహేష్ , వెంకటరామిరెడ్డి, నారాయణ నాయక్, వెంకటేశ్ నాయక్ , ప్రహ్లాద, బొజ్జప్ప పాల్గొన్నారు.

గుమ్మఘట్ట: మండలంలోని వైద్యం గుండ్లపల్లి, రంగచేడు, కలుగోడు గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ యువనాయకుడు మెట్టు విశ్వనాథ రెడ్డి శుక్రవారం ఇంటింటా ప్రచారం చేశారు. మండల కన్వీనర్ గౌని లక్ష్మీకాంతారెడ్డి, ఎంపీపీ భవాని, ఎంపీటీసీలు మారెక్క, గోవింద, జెడ్పీ మాజీ సభ్యులు వన్నప్ప, సర్పంచ్ ఉమేష్‌రెడ్డి నాయకులు గోనబావి ప్రతాప్‌రెడ్డి, ఆర్టీ లక్ష్మీ కాంతారెడ్డి, కొత్తపల్లి సత్యనారాయణరెడ్డి, తాళ్లకెర వీరభద్రారెడ్డి ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి బీటీపీ గోవింద, బేలోడు రామాంజనేయులు, పూలకుంట సుధాకర్‌రెడ్డి, కెఎం రాజు, ఈశ్వరరెడ్డి, హేమారెడ్డి, స్వామి, కరిడిపల్లి లక్ష్మీకాంతారెడ్డి, టీ.శివకుమార్, వెంకటేశులు, హనుమంత రెడ్డి, నాగేంద్రప్ప, రాజయ్య, మల్లికార్జున, గొల్లనగేష్, స్వామి, కుమార్‌రెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, బానేటి రామాంజనేయులు పాల్గొన్నారు.

వలంటీర్ల మూకుమ్మడి రాజీనామా

కూడేరు: మండలంలోని కొర్రకోడు, మరుట్ల, కూడేరు, ఉదిరిపికొండ, కరుట్లపల్లి, ఇప్పేరు, చోళసముద్రం, కడదరకుంట, గొటుకూరు గ్రామాలకు చెందిన 120 మంది వలంటీర్లు శుక్రవారం స్వచ్ఛందంగా రాజీనామా చేశారు. రాజీనామ పత్రాలను ఎంపీడీఓ ముస్తఫా కమల్ బాషాను కలిసి అందించారు.

వజ్రకరూరు: మండలంలోని పందికుంట గ్రామ వలంటీర్లు శుక్రవారం రాజీనామా చేశారు. వలంటీర్లు శివయ్య, కిశోర్‌యాదవ్, భాస్కర్, పద్మావతి, సుజాత, హేమావతి, కసినేనాయక్, అంజలి, హరిప్రసాద్, తులసి, రాగులపాడుకు చెందిన వలంటీర్ వీరాంజనేయులు తదితరులు రాజీనామా పత్రాలను ఎంపీడీఓ విజయలతితకు అందించారు.

గుమ్మఘట్ట: మండలంలోని పూలకుంట గ్రామ సచివాలయం పరిధిలోని టి.శివకుమార్, చంద్రశేఖర్ రాజీనామా చేసినట్లు ఎంపీడీఓ గౌరిదేవి తెలిపారు.

కాపు వ్యాఖ్యలపై దళిత నాయకుల ఆగ్రహం

కళ్యాణదుర్గం: వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్యపై బీజేపీ నాయకుడు కాపు రామచంద్రారెడ్డి చేసిన వ్యాఖ్యలను వైఎస్సార్‌సీపీ దళిత నాయకులు ఖండించారు. శుక్రవారం స్థానిక భం భం బాబా ఆశ్రమం వద్ద వైఎస్సార్‌సీపీ దళిత నాయకులు వన్నూరుస్వామి, రామచంద్ర, ఆంజనేయులు, దొణతిమ్మప్ప, లక్ష్మన్న, వేపులపర్తి మంజు, తిప్పన్న, మల్లికార్జున మాట్లాడారు. ఇష్టానుసారంగా విమర్శలు చేస్తే దళితుల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. అవినీతి మచ్చ లేకుండా ప్రజా సేవకు కట్టుబడి పని చేస్తున్న రంగయ్యను అసమర్థుడంటూ వ్యాఖ్యానించడం సిగ్గుచేటన్నారు.

క్లుప్తంగా

వైఎస్సార్‌సీపీలోకి చేరిక



పార్టీలోకి ఆహ్వానిస్తున్న తలారి రంగయ్య

కళ్యాణదుర్గం: పట్టణంలోని స్థానిక పార్వతి నగర్‌లో బ్రహ్మసముద్రం మండలం కుర్లగుండకు చెందిన టీడీపీ కార్యకర్తలు ఆంజనేయులు, తలారి వెంకటేశులు వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య సమక్షంలో పార్టీలోకి శుక్రవారం చేరారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులమై పార్టీలో చేరుతున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ నాయకులు కిరణ్, మల్లేశ్, అనీల్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ఫ్యాను ప్రభంజనం ఖాయం



మాట్లాడుతున్న పార్టీ పరిశీలకుడు ఎంఆర్‌సీ రెడ్డి, చిత్రంలో శివరామిరెడ్డి, తలారి రంగయ్య

కళ్యాణదుర్గం: రాష్ట్రంలో మరోసారి వైఎస్సార్‌సీపీ ప్రభంజనం సృష్టించబోతోందని ఆ పార్టీ కళ్యాణదుర్గం నియోజకవర్గ పరిశీలకుడు ఎంఆర్‌సీ రెడ్డి అన్నారు. స్థానిక పార్టీ నేత మాది నేని ఉమా మహేశ్వర నాయుడు స్వగృహంలో ఎన్నికల పరిశీలకులు ఎంఆర్‌సీ రెడ్డి, ఎమ్మెల్సీ శివరామిరెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య, పార్టీ నేతలు తిప్పేస్వామి, ఉమా మహేశ్వర నాయుడు గురువారం రాత్రి ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఎంఆర్‌సీ రెడ్డి మీడియాతో మాట్లాడారు. వైఎస్సార్‌సీపీ అభ్యర్థులకు ప్రతి గ్రామంలో జనం నీరాజనం పలుకుతున్నారన్నారు. ఇటీవల వైఎస్సార్‌సీపీ శ్రేణులకు మరింత ఉత్సాహం ఇచ్చేలా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి భీమిలి, దెందులూరు, రాప్తాడు, మేదరమెట్ల సిద్ధం సభలతో మరింత జోష్ పెంచారన్నారు. ఇదే త్వరలో జరగబోవు ఎన్నికలకు శుభ సూచిక అని ఆయన గుర్తు చేశారు. టీడీపీ అధినేత చంద్రబాబు అన్ని రాజకీయ పార్టీలతో కలిసి కూటమి ఏర్పాటు చేసినా ఈ సారి వైఎస్సార్‌సీపీకి ఎలాంటి నష్టం కలగదన్నారు. కూటమి అభ్యర్థులు డిపాజిట్లు కోల్పోవడం ఖాయమని చెప్పారు.

అధైర్యపడొద్దు.. అండగా ఉంటాం

కళ్యాణదుర్గం: వైఎస్సార్‌సీపీ కార్యకర్త భరత్ కుటుంబానికి వైఎస్సార్‌సీపీ ఉంటుందని ఆ పార్టీ నేత మాదినేని ఉమామహేశ్వర నాయుడు అన్నారు. మల్లాపురంలో ఆర్టీసీ డ్రైవర్ పద్మశాలి నరసింహులు శుక్రవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పార్టీ నేత ఉమా గ్రామానికి వెళ్లి నరసింహులు మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు సత్తి, మల్లికార్జున, మంజుల పాల్గొన్నారు.

30 లోపు పన్ను చెల్లించండి

కళ్యాణదుర్గం: ఈనెల 30 లోపు మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలు ఇంటి, ఆస్తి పన్ను చెల్లించాలని మున్సిపల్ కమిషనర్ నరసారెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు.

ఎన్ని కుట్రలు చేసినా వైఎస్సార్‌సీపీదే విజయం





దొడగట్టలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి రంగయ్య, చిత్రంలో పార్టీ నేత ఉమ, ఎమ్మెల్యే అభ్యర్థి రంగయ్య,ఉమాను గజమాలతో సన్మానిస్తున్న దృశ్యం

- ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య

కళ్యాణదుర్గం: చంద్రబాబు కూటమి ఎన్ని కుట్రలు చేసినా త్వరలో జరగబోవు ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ మరోసారి విజయం తథ్యమని ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య చెప్పారు. శుక్రవారం కళ్యాణదుర్గం మున్సిపాలిటీ పరిధిలోని పార్వతీనగర్, దొడగట్ట గ్రామాల్లో పార్టీ నేత మాదినేని ఉమా మహేశ్వర నాయుడుతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ చేపట్టిన సంక్షేమ పథకాల అమలు, లబ్ధిపై గడప గడపకూ వెళ్లి ఆరా తీశారు. మంచి చేసే ప్రభుత్వానికి అండగా నిలవాలని ఓటర్లను అభ్యర్థించారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాలు ప్రతి గడపకూ అందాలంటే మరోసారి ఫ్యాను గుర్తుకు ఓటు వేసి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకోవాలన్నారు. ఎన్నికలు సమీపిస్తున్నాయని, నోట్ల కట్టలతో టీడీపీ కూటమి వస్తుందని ప్రజలు చైతన్యం కావాలన్నారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి తిప్పేస్వామి, పట్టణ కన్వీనర్ గోపారం శ్రీనివాసులు, మున్సిపల్ చైర్మన్ రాజ్‌కుమార్, ఎంపీపీ మారుతమ్మ, వైస్ చైర్మన్ జయం ఫణి, కౌన్సిలర్లు లక్ష్మన్న, అర్చన, సీనియర్ నాయకులు దొణస్వామి, తిరుమల వెంకటేశులు, సుధీర్, దొడగట్ట కిష్టప్ప, గోళ్ల సూరి, దొడగట్ట నారాయణ, రేవన్న గౌడ్, శ్రీకాంత్‌రెడ్డి, కిరీటి, వెంకటేశులు, ఆంజినేయులు, ఇటుకల నాగరాజు, బిక్కిహరి, పరంధామరెడ్డి, నాగరాజు యాదవ్, ఎర్రిస్వామి, మంజు, ఉమేష్, నల్లప్ప, బిక్కి హరి, అక్కులప్ప, మంజునాథ్ చౌదరి, రాము, మురళి, మహేష్, మల్లి, సూరి, బుసెప్ప, బసిరెడ్డి, తమ్మన్న, రామిరెడ్డి పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే అభ్యర్థి రంగయ్య ప్రచారం

కళ్యాణదుర్గం: పట్టణంలోని పలు వీధుల్లో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య శనివారం ప్రచారం చేయనునున్నట్లు పట్టణ కన్వీనర్ గోపారం శ్రీనివాసులు ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 7 గంటలకు పార్వతీనగర్‌లో, సాయంత్రం 4 గంటలకు జయనగర్ కాలనీలో ప్రచారం చేయనున్నారు.

విగ్రహ ప్రతిష్టలో పాల్గొన్న రంగయ్య



విగ్రహ ప్రతిష్టలో పాల్గొన్న ఎమ్మెల్యే అభ్యర్థి రంగయ్య

కంబదూరు: వెంకటంపల్లిలోని మైలారలింగేశ్వరస్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం శుక్రవారం వైభవంగా జరిగింది. ఎమ్మెల్యే అభ్యర్థి రంగయ్య పాల్గొన్నారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి తిప్పేస్వామి, రాష్ట్ర జానపద, సృజనాత్మక అకాడమీ డైరెక్టర్ బాబురెడ్డి, బీసీ విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి గోవింద్, నాయకులు తిమ్మరాయుడు, దొణస్వామి,బిక్కి హరి, పరంధామరెడ్డి, వైస్ ఎంపీపీ తిమ్మరెడ్డి, నాయకులు లోకనాథ్‌రెడ్డి, కాశీరెడ్డి పాల్గొన్నారు.

పయ్యావుల కేశవ్‌కు ఓటుతో బుద్ధి చెప్పండి



షేక్షానుపల్లిలో సంక్షేమ బ్రోచర్ అందిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి

- ఎమ్మెల్యే అభ్యర్థి విశ్వేశ్వరరెడ్డి

ఉరవకొండ: చంద్రబాబు పాలనలో ప్రజలకు ఏమి మంచి చేశాడో చెప్పుకోలేని పరిస్థితి ఉందని, గెలిచిన తర్వాత నగరాలకు పరిమితమై ఎన్నికలొచ్చాయని ఓట్ల కోసం ప్రజల ముందుకు వచ్చిన ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్‌కు ఓటుతో బుద్ధి చెప్పాలని ఎమ్మెల్యే అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి ప్రజలను కోరారు. శుక్రవారం షేక్షానుపల్లి పంచాయతీ పరిధిలోని షేక్షానుపల్లి, షేక్షానుపల్లితండా, రాచెర్ల, రాచెర్ల తండా, కోనాపురం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం చేశారు. షేక్షానుపల్లిలో పార్టీ సీనియర్ నాయకులు గుర్రం శ్రీనివాసులు, రంజాన్ సాహెబ్, జేసీబీ రమేష్, నాగరాజు, అయ్యప్పరెడ్డి, యల్లప్ప, నాగభూషణం స్వాగతం పలికారు. అనంతరం ఎన్నికల ప్రచార రథంపై ఎంపీపీ నరసింహులు, జెడ్పీటీసీ ఏసీ పార్వతమ్మ, మార్కెట్ యార్డు చైర్మన్ సుశీలమ్మ, మాజీ ఎంపీపీ సుశీలమ్మ, కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ గోవిందు, మండల సమన్వయకర్త ఓబన్నలతో కలిసి రోడ్‌షో నిర్వహించారు. అనంతరం విశ్వేశ్వరరెడ్డి మాట్లాడారు. ఒక్క షేక్షానుపల్లి పంచాయతీలో రూ.22.22 కోట్లు డీబీటీ, నాన్ డీబీటీ ద్వారా లబ్ధి చేకూరిందన్నారు. బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు వీరన్న, ఉరవకొండ పీఏసీఎస్ చైర్మన్ వడ్లషేక్షావలి, షేక్షానుపల్లి తండా, కోనాపురం గ్రామ నాయ కులు సుంకేనాయక్, రామచంద్రనాయక్, ప్రసాద్‌నా యక్, కోనాపురం నీలప్ప, షేకునాయక్ పాల్గొన్నారు.

నేడు 'ఇంటింటికీ మన విశ్వన్న'

కూడేరు: మండల కేంద్రంలో శనివారం మధ్యాహ్నం 3 గంటలకు 'ఇంటింటికీ మన విశ్వన్న' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీపీ నారాయణ రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రామచంద్రారెడ్డి శుక్రవారం తెలిపారు. కార్యాక్రమానికి ఎమ్మెల్యే అభ్యర్థి వై. విశ్వేశ్వర రెడ్డి, ఎంపీ అభ్యర్థి శంకర నారాయణలు హాజరవుతున్నట్లు వారు తెలిపారు.

పేదలే స్టార్ క్యాంపెయినర్లు



ఎర్రగుడిలో ప్రసంగిస్తున్న ప్రణయ్‌రెడ్డి



ప్రజాసంకల్పయాత్రలో భాగంగా బైక్ ర్యాలీ

బెళుగుప్ప: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో సంక్షేమ పథకాలను పొందిన ప్రతి పేదవాడూ స్టార్ క్యాంపెయినరే అని వైఎస్సార్‌సీపీ రాయలసీమ జోనల్ ఇన్‌చార్జ్ ప్రణయ్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఎర్రగుడిలో విజయ సంకల్పయాత్ర నిర్వహించారు. బైక్ ర్యాలీ ఎర్రగుడి వరకు ర్యాలీ సాగింది. ప్రణయ్‌రెడ్డి మా ట్లాడుతూ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి, ఎంపీ అభ్యర్థి శంకరనారాయణను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఎంపీపీ పెద్దన్న, వైఎస్సార్‌సీపీ నాయకులు మచ్చన్న, రామాంజనేయులు, శివలింగప్ప, శ్రీనివాసులు, శ్రీనివాస్, పుష్పావతి, ప్రకాశ్‌రెడ్డి, అనిత, పోతన్న, రాజగోపాల్‌రెడ్డి, నరిగన్న, అంగడి ఎర్రిస్వామి, వన్నూరస్వామి, శ్రీనివాసులు, చంద్రశేఖర్, బ్రహ్మానందరెడ్డి, జె.వన్నూరస్వామి, రు ద్రన్న, శీనప్ప, ప్రకాశ్, నామాల హనుమంతురాయు డు, రామాంజనే యులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

ఉరవకొండ: అంబేడ్కర్ నగర్‌లోని వాటర్ వర్క్స్ కార్యాలయం నుంచి యువనేత ప్రణయ్‌రెడ్డి ఆధ్వర్యంలో విజయసంకల్ప యాత్ర శనివారం మధ్యాహ్నం 3 గంటల నుంచి ప్రారంభమవుతుందని పట్టణ కన్వీనర్ ఏసీ ఎర్రిస్వామి, మండల కన్వీనర్ మూలగిరి ఓబన్న తెలిపారు.

సంక్షిప్త సమాచారం

కేటీఎస్ డిగ్రీ కళాశాల తనిఖీ

రాయదుర్గం రూరల్: మండలంలోని 74 ఉడేగోళం వద్ద ఉన్న కేటీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఉన్నత విద్యాశాఖ ఆర్జేడీ నాగలింగారెడ్డి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. తరగతి గదులు, ల్యాబ్‌లలో సౌకర్యాలను పరిశీలించారు. అనంతరం ప్రిన్సిపాల్ రఘురామమూర్తి అధ్యక్షతన అధ్యాపకుల సమావేశం నిర్వహించారు. కళాశాలలో నిర్వహిస్తున్న రికార్డులు, ఓటీఎల్పీ నిర్వహణ, ముఖ గుర్తింపు హాజరు విధానం, అమలు అవుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

కూడేరు: ఉరవకొండకు చెందిన కేశవ్, జ్యోతి ద్విచక్ర వాహనంపై శుక్రవారం సాయంత్రం అనంతపురానికి వెళ్తుండగా ఆర్టీసీ బస్టాండ్ వద్దకు రాగానే అదుపు తప్పి కిందపడ్డారు.

గ్యాస్ ప్రమాదం...

బొమ్మనహాళ్: ఉంతకల్లులో వంటగ్యాస్ లీకేజీ అయ్యి విద్యార్థిని మేఘనకు గాయాలయ్యాయి. వివరాలు.. శుక్రవారం మధ్యాహ్నం కు టుంబ సభ్యులు ఇంటి వరండాలో గ్యాస్ స్టౌ పెట్టి వంట చేస్తుండగా, గ్యాస్ లీకేజీ అయ్యి మంటలు వచ్చా యి. అక్కడే ఉన్న మేఘనకు స్వల్ప గాయాలయ్యా యి.

గుప్త నిధుల కోసం వేట

కళ్యాణదుర్గం రూరల్: మండలంలోని బొట్టువాని పల్లి గ్రామ సమీపంలో పురాతన ఆలయంలో గురువారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ఆలయంలోని నంది విగ్రహాలను పెకిలించారు. అతిపురాత ఆలయం కావటంతో దుండగులు గుప్త నిధుల కోసం విగ్రహాలను పెకిలించేందుకు ప్రయత్నం చేశారని రూరల్ సీఐ చంద్రశేఖర్ తెలిపారు.

'స్పందించు- సాయమందించుకు' స్పందన

కుందుర్పి: ఆర్‌డీటీ చేపట్టిన 'స్పందించు- సాయమందించు' కార్యక్రమానికి మండల ప్రజల నుండి స్పందన లభిస్తోంది. శుక్రవారం మండలంలోని మాయదార్లపల్లి లో ప్రాథమికోన్నత పాఠశాల హెచ్‌ఎం విజయ భాస్కర్, సర్పంచ్ బొమ్మయ్య ఆధ్వర్యంలో స్పందించు- సాయమందించు కార్యక్రమం చేపట్టారు.

ఓటు హక్కు వినియోగం పౌరుల బాధ్యత

రాయదుర్గంటౌన్: ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగం ప్రతి పౌరుడి బాధ్యత అని తహసీల్దార్ చిట్టిబాబు, అర్బన్ సీఐ శ్రీనివాసులు పేర్కొన్నారు. 'నీ ఓటు, నీ భవిష్యత్తు' నినాదంతో 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించేలా పట్టణంలో శుక్రవారం అవగాహన కల్పించారు. మున్సిపల్ కార్యాలయం వద్ద ర్యాలీని తహసీల్దార్, సీఐలు ప్రారంభించారు. అనంతపురం రహదారి, లక్ష్మీబజార్, పాతబస్టాండ్ మీదుగా వినాయక సర్కిల్ వరకు ర్యాలీ జరిగింది. కార్యక్రమంలో పొదుపు సంఘాల మహిళలు, మెప్మా సీఓలు సంధ్య, కిరణ్మయి, లక్ష్మీ పాల్గొన్నారు.

రికార్డులు పక్కాగా నిర్వహించాలి

వజ్రకరూరు: రికార్డులు పక్కాగా నిర్వహించాలని ఎంఈఓ తిమ్మప్ప సూచించారు. శుక్రవారం మండలంలోని జరుట్లరాంపురం కొట్టాలలోని ఎంపీపీ పాఠశాలను ఎంఈఓ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో జరుగుతున్న సమ్మేటివ్ అసెస్మెంట్ గణిత పరీక్షను ఎంఈఓ పరిశీలించారు. ఎంఈఓ మాట్లాడుతూ పాఠశాల రికార్డుల నిర్వహణ పక్కాగా ఉండాలన్నారు. జరుట్లరాంపురం గ్రామంలోని ఎంపీయూపీ పాఠశాలలో మధ్యాహ్న భోజనం ఎంఈఓ తనిఖీ పరిశీలించారు.

సచివాలయాల్లోనే అడంగల్ పొందొచ్చు

కూడేరు: మండలంలోని అన్ని సచివాలయాల్లోను రైతులకు కంప్యూటర్ అడంగల్ ఇచ్చే విధంగా చర్యలు చేపట్టినట్లు ఎంపీడీఓ ముస్తఫా కమల్‌బాషా శుక్రవారం తెలిపారు. బ్యాంకుల్లో వ్యవసాయ రుణాలు చేయించుకునే రైతులు కంప్యూటర్ అడంగల్ కోసం మండల కేంద్రానికి వెళ్లాల్సిన అవసరం లేదన్నారు. అన్ని సచివాలయాల్లో బాండ్లు సిద్ధంగా ఉంచామని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

విద్యుత్ మీటర్లు ఏర్పాటు చేయొద్దు

వజ్రకరూరు: ఛాయాపురంలో వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లకు విద్యుత్ మీటర్లు ఏర్పాటు చేయొద్దని రైతులు అభ్యంతరం తెలిపారు. శుక్రవారం విద్యుత్ మీటర్ల ఏర్పాటుకు విద్యుత్ సిబ్బంది ఛాయాపురం గ్రా మానికి వెళ్లారు. దీంతో రైతులు అడ్డుకున్నారు. విద్యుత్ లైన్ ఇన్‌స్పెక్టర్ బాలరాజు విషయాన్ని విద్యుత్ ఏడీ రంగస్వామి దృష్టికి తీసుకువెళ్లారు.

ఇంటర్ ఫలితాల్లో ప్రభుత్వ కాలేజీల హవా

రాయదుర్గంటౌన్: పట్టణంలోని నాలుగు ఇంటర్మీడియట్ ప్రభుత్వ జూనియర్ కళాశాల్లో 50 శాతం ఉత్తీర్ణత సాధించారు. మొదటి సంవత్సరంలో 39 శాతం మంది ఉత్తీర్ణత సాధించగా ద్వితీయ సంవత్సరంలో 69 శాతం ఉత్తీర్ణత సాధించారు. మొదటి, ద్వితీయ సంవత్సరంలో మొత్తం 1,389 మందికిగాను 6,88 మంది ఉత్తీర్ణులయ్యారు. ఇంటర్ ఫలితాల్లో పట్టణంలోని మోడల్ కళాశాలలో సెకండ్ బైపీసీలో నందిని (975), సహాన (964), మమత (958) మార్కులతో ఉత్తమ ప్రతిభ చూపారు. కేజీబీవీలో సెకండ్ బైపీసీలో సరస్వతీ(958), కె.నందిని(951) మార్కులు సాధించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సెకండ్ ఎంపీసీలో కూన భీమప్ప (954), సెకండ్ సీఈసీలో జైవద్య (949), సెకండ్ బైపీసీలో పాషిక (975), సెకండ్ ఒకేషనల్ సీఏ స్‌ఈలో అర్షియాబాను (965), సెకండ్ ఒకేషనల్ ఏఅండ్‌టీలో నవీన్‌కుమార్ (952) మార్కులతో ప్రతిభ చూపించారు.

కళ్యాణదుర్గం రూరల్: ఇంటర్ మీడియట్ మొదటి సంవత్సరం, రెండో సంవత్సర ఫలితాల్లో ప్రభుత్వ కాలేజీ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. మొత్తం మోడల్ జూనియర్ కాలేజీలో మొదటి సంవత్సరంలో 74 శాతం ఉత్తీర్ణత సాధించారు. రెండో సంవత్సరంలో 81శాతం ఉత్తీర్ణత సాధించారు. ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థిని తస్లీమ (ఆటో డ్రైవర్ కూతురు) ఎంపీసీ గ్రూపులో తాలూకా స్థాయిలో ద్వితీయ స్థానంలో నిలిచింది. ప్రభుత్వ జూనియర్ కళాశాలో మొదటి సంవత్సరం ఫలితాల్లో 28 శాతం, ద్వితీయ సంవత్సరం 57శాతం ఉత్తీర్ణత సాధించారు. ప్రభుత్వ కాలేజీకి చెందిన సంతోష్ సీఎస్‌సీ గ్రూప్‌లో 457/500 సాధించాడు. అదే గ్రూప్‌కు చెందిన మన్సూర్ 457/500 సాధించి తాలూకాలోని మొదటి ర్యాంక్ సాధించారు.

వందశాతం ఫలితాలు..

బెళుగుప్ప: మండల కేంద్రంలోని కేజీబీవీ ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థినులు వందశాతం ఫలితాలు సాధించారు. బీఎస్సీలో 19 మంది విద్యార్థినులకు గాను 19 మంది ఉత్తీర్ణులయ్యారని ఎస్‌ఓ నాగరత్నబాయి తెలిపారు. మొదటి సంవత్సరం విద్యార్థినులు 29 మందికిగాను 25 మంది ఉత్తీర్ణత సాధించారు.

కూడేరు కేజీబీవీ విద్యార్థినుల ప్రతిభ

కూడేరు: ఇంటర్మీడియట్ మొదటి, రెండో సంవత్సరానికి సంబంధించి ఫలితాలు శుక్రవారం వెలువడ్డాయి. కూడేరులోని కేజీబీవీ విద్యార్థినులు అత్యధిక మార్కులు సాధించి తమ ప్రతిభను చాటారు. సెకండ్ ఇయర్‌లో బైపీసీ గ్రూప్‌లో 31 మందికి 31 మంది ఉత్తీర్ణత సాధించినట్లు కేజీబీవీ ప్రత్యేక అధికారిణి ఉమాదేవి తెలిపారు. ఫస్ట్ ఇయర్‌లో 30 మందికి 27 మంది ఉత్తీర్ణత సాధించినట్లు ఆమె తెలిపారు. సెకండ్ ఇయర్‌లో బి.మానస 1000కి 963 మార్కులు, జీ. వైష్ణావి 1000కి 957 మార్కులు, జే. వెన్నెల 1000కి 952 మార్కులు సాధించి టాపర్లుగా నిలిచారని ఆమె తెలిపారు. ఫస్ట్ ఇయర్‌లో ఎం.శిరీషా 440కి 399 మార్కులు, బి.లావణ్య 440కి 396 , ఆర్.కావ్య 440కి 386 మార్కులు సాధించినట్లు ఆమె తెలిపారు.

అమ్మాయిలదే పైచేయి

ఉరవకొండ: ఇంటర్ మొదటి, రెండో సంవత్సర ఫలితాల్లో పేదింటి విద్యార్థులు మెరిశారు. ఈఏడాది ఫలితాల్లో అమ్మాయిలు సత్తా చాటారు. స్థానిక ప్రభుత్వ ఇంటర్ బాలికల కళాశాల పరిధిలో రెండో సంవత్సర ఫలితాల్లో టాపర్‌గా టైలర్ సంజీవ్‌కుమార్, అనిత దంపతుల కుమార్తె రంజిత (ఎంపీసీ), రెండో సంవత్సరంలో 901 మార్కులు సాధించి టాపర్‌గా నిలిచింది. బాలుర కళాశాలలో రెండో సంవత్సర ఫలితాల్లో సిద్దేశ్వరప్రసాద్ సీఈసీ విభాగంలో 952 మార్కులు, ద్వితీయ స్థానంలో అనిల్‌కుమార్ సాధించాడు. ఉరవకొండ కేజీబీవీ విద్యార్థినులు మొదటి సంవత్సర ఫలితాల్లో 74 శాతం ఉత్తీర్ణత సాధించారు. రెండో సంవత్సర ఫలితాల్లో 94 శాతం ఉత్తీర్ణత సాధించారు.

మెరిసిన దుర్గం విద్యార్థులు

కళ్యాణదుర్గం: ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఫలితాల్లో కళ్యాణదుర్గం విద్యార్థులు మెరిశారు. శుక్రవారం విడుదలైన ఫలితాల్లో పార్వతీ నగర్‌కు చెందిన ఉపాధ్యాయురాలు శాంతాదేవి, శివకుమార్ కుమారుడు హేమంత్ రాజ్ ఎంపీసీ మొదటి సంవత్సరంలో 470 గానూ 456 సాధించాడు. సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయ సమీపంలో నివాసం ఉంటున్న ఉపాధ్యాయుడు బాలా ప్రసాద్, రాజేశ్వరి కుమారుడు వేణు చరణ్ మొదటి సంవత్సరం ఎంపీసీ గ్రూప్‌లో 470 గానూ 456 సాధించాడు.

వందశాతం ఉత్తీర్ణత

కణేకల్లు: కణేకల్లులోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకులం విద్యార్థులు ఇంటర్‌లో వందశాతం ఉత్తీర్ణత సాధించారు. ఇంటర్ సెకండియర్‌లో 32 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా, 32 మంది ఉత్తీర్ణులైనట్లు ప్రిన్సిపాల్ వెంకటనాయుడు తెలిపారు. ఫస్ట్ ఇయర్‌లో 45 మందికి గాను 34 మంది ఉత్తీర్ణులైనట్లు తెలిపారు. కణేకల్లు ప్రభుత్వ జూనియర్ కాలేజీ 89.53 శాతం ఉత్తీర్ణత సాధించింది. ఇంటర్ సెకండియర్‌లో 86 మంది విద్యార్థులు పరీక్ష రాగా 77 మంది ఉత్తీర్ణులైనట్లు ప్రిన్సిపాల్ రమణ తెలిపారు. ఫస్ట్ ఇయర్‌లో 191 మందికి గాను 98 మంది ఉత్తీర్ణులయినట్లు ఆయన చెప్పారు. మోడల్ స్కూల్‌లో ఇంటర్ సెకండియర్‌లో 23 మందికి గాను 16 మంది ఉత్తీర్ణులయ్యారు. ఫస్ట్ ఇయర్‌లో 23 మందికి 16 మంది ఉత్తీర్ణులైనట్లు ప్రిన్సిపాల్ ఆదినారాయణ తెలిపారు. ఇంటర్‌లో కణేకల్లు ప్రభుత్వ జూనియర్ కాలేజీ ఎంపీసీ గ్రూపుకు చెందిన తనుజ 927/1000 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచింది. గురుకుల పాఠశాలకు చెందిన ఎంపీసీ విద్యార్థి భరత్ 919/1000 మార్కులతో ద్వితీయస్థానంలో నిలవగా ఇదే పాఠశాలకు చెందిన బైపీసీ విద్యార్థి వరణ్ 915/1000 మార్కులతో తృతీయ స్థానంలో నిలిచాడు. కణేకల్లు ప్రభుత్వ జూనియర్ కాలేజీకి చెందిన ఎంపీసీ విద్యార్థి ఎ.నవీద్ 901/1000 మార్కులు సాధించగా, మరో విద్యార్థి ఎం.వర్ధన్ 891/1000 మార్కులు సాధించాడు.

కంబదూరు: మండలంలోని ప్రభుత్వ కళాశాల విద్యార్థులు సత్తా చాటారు. కేజీబీవీలో ఎంపీహెచ్‌డబ్ల్యూ ఒకేషనల్ కోర్సు చదువుతున్న మొదటి సంవత్సరం చదువుతున్న 38 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా, 34 మంది ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయ సంవత్సరంలో 28 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 28 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు ఎస్‌ఓ రూప తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరంలో 40 మందికిగాను 13 మంది ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయ సంవత్సరంలో 31 మందికిగాను 18 మంది ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ వీవీ శ్రీవల్లి తెలిపారు. తిమ్మాపురం గురుకుల కళాశాలలో మొదటి సంవత్సరంలో 70 మందికిగాను 55 మంది ఉత్తీర్ణులయ్యారు. ద్వితీయ సంవత్సరంలో 75 మందికిగాను 72 మంది ఉత్తీర్ణులయినట్లు ప్రిన్సిపాల్ విజయలక్ష్మి తెలిపారు.

బ్రహ్మసముద్రం: మండల కేంద్రంలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. గురుకుల పాఠశాల మొదటి సంవత్సరంలో మొత్తం 36 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా, 30 మంది ఉత్తీర్ణులయ్యారు. ద్వితీయ సంవత్సరంలో 54 మంది పరీక్షలకు హాజరు కాగా 45 మంది ఉత్తీర్ణులయ్యారు. ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఉత్తీర్ణులైన విద్యార్థులను ప్రిన్సిపాల్ సత్యవతమ్మ , సిబ్బంది అభినందించారు.

36 మంది బాలికలు ఉత్తీర్ణత

గుమ్మఘట్ట: మండలంలోని బీటీపీలో వున్న కేజీబీవీ విద్యార్థినులు 36 మందికిగాను 37 మంది ఉత్తీర్ణులయ్యారని ప్రిన్సిపాల్ షబానా బేగం తెలిపారు. మొదటి సంవత్సరంలో 38 మందికిగాను 9 మంది, ద్వితీయ సంవత్సరం 35 మందికిగాను 27 మంది ఉత్తీర్ణులైనట్లు ఆమె తెలిపారు.

బొమ్మనహాళ్: ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, కేజీబీవీలు జిల్లాలో మొదటి స్థానంలో నిలిచినట్లు ప్రిన్సిపాల్ మోహన్‌కుమార్, కమలమ్మ తెలిపారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 14 మంది సీఈసీ గ్రూపు విద్యార్థినులు పరీక్షలు రాయగా 14 మంది పాసయ్యారన్నారు.ఇంటర్ మొదటి సంత్సరంలో 35 మంది విద్యార్థినులు సీఈసీ గ్రూప్‌లో 34 మంది ఉత్తీర్ణత సాధించి 97 శాతం ఉత్తీర్ణత సాధించిన్నట్లు తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 109 మందికి గాను 107 మంది పాసయ్యారు. ప్రథమ సంవత్సరంలో 228 మందికి గాను 204 మంది పాసయ్యారు.

